కర్నూలు | నంద్యాల
వార్త
13 అక్టోబర్ , 2023 శుక్రవారం పేజీలు 4

రబీసిజన్‌లో రైతులకు రాయితీపై.. విత్తనాలు పంపిణి చేయాలి

- జగనన్న లేఅవుట్‌లు నిర్మాణాలు స్పందన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి
- అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డి విసి కాన్ఫరెన్స్

నంద్యాల, అక్టోబరు 12, ప్రతినిధి ప్రభాతవార్త: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించి లక్ష్యం మేరకు ఫలితాలు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, డేయిరీ డెవలప్‌మెంట్, రీసర్వే, జాతీయ రహదారుల భూ సేకరణ, భూ కేటాయింపు వాటిపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం నుండి ఇంచార్జీ కలెక్టరు టి రాహుల్‌కుమార్ రెడ్డి, డిఆర్వో పుల్లయ్య ఇతర అధికారులు విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు రాయితీతో పంపిణి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈకెవైసీ, ఈక్రాప్ బుకింగ్ పూర్తిచేయాలన్నారు. ఉపాధిహామి కూలీలకు పనులు కల్పిస్తు సకాలంలో బిల్లుల చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుదారుల సమస్యలను సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కరించాలని కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రాతకోటనివాసి నూనెపల్లి హరినాథ్ హైకోర్టున్యాయమూర్తిగా సిఫార్సు

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పోస్టులకు న్యాయవాదుల పేర్లను కేంద్రానికి సిఫార్సు చూస్తూ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డీవై.చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల కొలిజియం సిఫార్సుచేసిన వారిలో హైకోర్టులో డిప్యూటీ సోలిసిటర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నూనెపల్లి హరినాథ్‌తోపాటు మరోముగ్గురు ఉన్నారు. అందులో ప్రథముడు ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన నూనెపల్లి హరినాథ్‌ను హైకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సుచేసినట్లు సమాచారం తెలియడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

పగిడ్యాల, అక్టోబరు 12, ప్రభాతవార్త ప్రాతకోట గ్రామానికి చెందిన క్రిష్ణవేణి, బాలవెంకటరెడ్డి దంపతులకు నూనెపల్లి హరినాథ్ 1972లో జన్మించారు. 1987లో 10 తరగతి హైదరాబాద్‌లో పూర్తిచేశారు. 1989లో ఇంటర్, 1994లో ఏలూరు సిఆర్‌రెడ్డి న్యాయ కళాశాల నుంచి న్యాయవాది పట్టా పొందారు. సీనియర్ న్యాయవాది రవివద్ద న్యాయ వాదిగా వృత్తి ప్రారంభించారు. అనంతరం 2000 లో స్వతంత్రంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2021 నుంచి 2024వరకు హైకోర్టు కేంద్ర ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు. 2010నుండి 14వరకు కేంద్రప్రభుత్వ సీనియర్ ప్యానల్ కౌన్సిల్‌గా విదులు నిర్వహించారు. 2012లో రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2015లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితుల య్యారు. 2020 నుండిహైకోర్టులో డిప్యూటీ సొలిసిటర్ జనరల్‌గా విదులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు న్యాయమూర్తిగా నూనెపల్లి హరినాథ్‌ను సిఫార్సుచేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ హరినాథ్ విద్యార్థిదశ నుండి తెలివితేటలు ప్రతిభావంతుడని పలువురు తెలిపారు.

మెగా డిఎస్సీ పేరుతో.. దగా..!

- రాష్ట్రంలో 23 వేల పోస్టులు ఖాళీ
- కొత్త ఉపాధ్యాయ నియామకాలు నిల్...
- ఏకోపాధ్యాయ పాఠశాలలు కోకోళ్ళలు

నంద్యాల విద్య, అక్టోబరు 12, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరకాలం నుంచి ప్రపంచ బ్యాంకు నుంచి రూ.1,838.75 కోట్ల రుణం తీసుకుంది. దీంతో టీచర్ల కొత్త నియామకాలు ఊసే త్తడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టు, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు ఉండేవి వాటిని ఏడాపేడ రద్దుచేసేసింది. ఆదర్శ పాఠశా లల్లో సర్వీసు నిబంధనల కోసమంటూ 4764 ఎస్టీజి పోస్టులను హైస్కూల్ ప్లస్‌లో స్కూల్ అసిసె ంటు నియామ కానికి 1752 ఎస్టీటి పోస్టులను రద్దుచేసింది. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయా లని, 117 జిఓను రద్దుచేసి ప్రాథమిక విద్య విలీనాన్ని అపాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు నెత్తినోరు మొత్తుకున్నా ఉపయోగం లేదని అన్ని ఉపాధ్యాయ సంఘాలు అరోపిస్తున్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన జీతాలు, కరువు భత్యాలు, కూడ సరిగా ఇవ్వడం లేదని అరోపిస్తున్నాయి. పదవి విరమణ పొందిన పెన్షనర్లకు సైతం చెప్పిన మాట ప్రకారం కరువు భత్యం బకాలు చెలి ంచకుండా వారిని ఇబ్బంది పెడుతుండడంతో వారు మానసిక వేదనకు గురయి మందుల కూడ కొనలేని పరిస్థితులో ల్లి వాపోతున్నా రని పేర్కొన్నారు.

మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ ఇచ్చిన హామి నీటిమూటగా మారిందని జగన్ సిఎం అయ్యాక మాట తప్పి మడమ తిప్పేశారు. ఉపాధ్యాయ పోస్టుల నియామకంలో ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక్క డిఎస్సీ నిర్వహించకపోవడం విశేషం. రాష్ట్రంలో ఉన్న ఖాళీలను రద్దుచేసి మరికొన్నింటిని సర్దుబాటు చేసేశారు. గత ప్రభుత్వాలు ఐదు సంవత్సరాల్లో రెండు డిఎస్సీలు నిర్వహించారు.2014లో 10,313 పోస్టులు భర్తీ చేశారు. 2018 డిఎస్సీలో 7,902 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో పడడంతో వైకాపా ప్రభుత్వం వచ్చాక 7,254 పోస్టులను భర్తీచేసింది. రాష్ట్రంలోని పాఠశాల విద్యలో 23 వేల ఖాళీలు ఉన్నాయంటూ ఎన్నికల ముందు ఊకదంపుడు విన్యాసాలు ఇచ్చి నిరుద్యోగుల ఓట్ల కోసం ప్రేమ కురిపించారు. నమ్మిన నిరుద్యోగులు, నిలువునా ముంచేసింది.

రేషన్.. పరేషాన్..!

- పనిచేయని ఆన్‌లైన్ సర్వర్‌లు
- ఆఫ్‌లైన్‌లో రేషన్ అందక ప్రజల కష్టాలు

మండలకేంద్రమైన గడివేములలో రేషన్ బియ్యం సరఫరా చేసే ఎండీయూ (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనాలు కుయ్ కుయ్ కుయ్ అంటూ గత రెండు రోజులుగా కొన్ని వీధుల్లో తిరుగుతున్నప్పటికీ రేషన్ కార్డు లబ్ధిదారులకు మ్యాపింగ్ లేదంటూ రేషన్ అందజేయడంలేదని రేషన్‌కార్డుదారులు వాపోతున్నారు. ఎండీయూ ఆపరేటర్లు లబ్ధిదారులతో కార్డు మ్యాపింగ్ లేదు, ఆన్‌లైన్ పనిచేయడంలేదు, మీ కార్డు వివరాలతో మీకు సంబంధించిన వలంటరీని అడిగి మీ డీలర్ వివరాలు ఎవరికి మ్యాపింగ్ అయ్యాయో తెలుసుకోవాలని వివిధ కారణాలు చెబుతూ రేషన్ పంచడం లేదన్నారు. ఆన్‌లైన్ పనిచేయనప్పటికీ ఆఫ్‌లైన్‌లో రేషన్ అందజేయాలని అధికారులు ఆదేశించినప్పటికీ ప్రజలకు రేషన్ అందడం లేదనడంలో ఏమాత్రం సందేహం లేదు.

గడివేముల, అక్టోబర్12, ప్రభాతవార్త ; మూడు నెలల నుంచి రేషన్ బియ్యం అందడం లేదు- నియామత్‌బాషా, రేషన్ కార్డుదారుడు మూడు నెలల నుంచి రేషన్ బియ్యం సక్రమంగా పంచడం లేదని, ఈనెలకు సంబంధించిన రేషనన పంపిణీ జరగకపోవడంతో గత వారంలో తమ సామాజికవర్గం ఆధ్వర్యంలో రేషన్ అందడంలేదని తమసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న అధికారికి వినతి పత్రం అందజేశాం. నిరసన కూడా వ్యక్తం చేశామని తెలిపాడు. గత రెండు రోజుల నుంచి అధికారుల ఆదేశాలతో ఎండీయూ వాహనం తమ కాలనీలో ఉదయం, సాయంత్రం వచ్చినప్పటికీ కాలనీవాసులకు ఏ ఒక్కరికీ రేషనన పంపిణీ చేసిన దాకలాలు లేవని, రేషన్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఎండీయూ ఆపరేటర్లు మాత్రం మ్యాపింగ్ లేదు, ఆన్‌లైన్ పనిచేయడంలేదు, మాకే అర్థం కావడంలేదు వంటి సాకులు చెబుతూ ఎండీయూ వాహనం వెళ్లిపోతుందన్నారు. అధికారులు స్పందించి వెంటనే లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి.

ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇంచార్జీ కలెక్టరు రాహుల్ కుమార్‌రెడ్డి

నంద్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి ః గూడులేని ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంచార్జీ కలెక్టరు టి రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జగనన్న లేఅవుట్ కాలనీల్లో నిరుపేదలందరికి ఇళ్ళు పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 44 వేల గృహాలు మంజూరు చేశామని జిల్లా ఇంచార్జీ కలెక్టరు పేర్కొన్నారు. రాష్ట్రవా ్యప్తంగా 7.43 లక్షల ఇళ్ళను పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గ సామర్ల కోటలో వైయస్ఆస్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఅవుట్‌లను ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమం నందికోట్కూరు పగిడ్యాల రోడ్‌లోని వైయస్ఆర్ జగనన్న కాలనీ లేఅవుట్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లైవ్ ద్వారా జేసి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, నందికోట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరు రమాదేవి, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ అబ్దుల్ సుకూర్మియా, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రహత్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టరు తదితర అధికారులు పాల్గొని వీక్షించారు. అనంతరం ఇంచార్జీ కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 322 జగనన్న లేఅవుట్‌లను సొంత స్థలాలు కలిగి వున్న 44 వేల మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. అంతే కాకుండా మౌలిక సదుపాయల గురించి తాగునీటి సరఫరాకు రూ67.5 లక్షలు, విద్యుదీకరణకు రూ.80 లక్షలు, రహదారుల నిర్మాణానికి 25 లక్షలు, పైలాన్ కొరకు రూ.50 వేలు, అర్చీ నిర్మాణానికి రూ.5లక్షలు ఖర్చుచేశామన్నారు. పారిశుద్ధ్య చర్యలపై పోకస్‌పెట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.ఈకాలనీలో కూడ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 31 వేల మంది లబ్దిదారులు గృహాలు పూర్తిచేసుకున్నారన్నారు. ఎంపీ పోచా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తిండి, గుడ్డ, అత్యంత అవసరమని ఇందులో భాగంగా ప్రతి నిరుపేద కుటుంబానికి గృహాన్ని నిరి ్మంచి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. నందికోట్కూరు నియోజకవర్గంలో జగనన్న లేఅవుట్‌లో 209 మంది గృహాలు పూర్తిచేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గృహనిర్మాణాలే కాకుండా విద్య, వైద్య, ఇతర సంక్షేమ రంగాలకు కూడ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద పీట వేశారన్నారు.

అవినీతి అక్రమాలతో.. పొదుపు మహిళల సొమ్ము స్వహా..!?

: రుణం కట్టమని డబ్బులు ఇస్తే పొదుపు మహిళలకు కుచ్చుటోపి పెట్టిన బుక్‌కీపర్
: ఆత్మకూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో లక్షలో పొదుపు మహిళల సొమ్ము మాయం
: విచారణ పేరుతో సరిపెట్టుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు
: అవినీతిచేసినట్లు నిరూపిస్తే చర్యలు తీసుకుంటాం : బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జునరెడ్డి

ఆత్మకూరు అక్టోబర్12,ప్రభాతవార్త: పొదుపు మహిళలకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణాలపై ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఎద్దెచ్చగా అవినీతి అక్రమాలు ఉపందుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు బుక్ కీఫరులను ఆసరగా తీసుకోని ఏకంగా పొదుపు మహిళల సొమ్మును స్వహా చేసే విదంగా ప్రవర్తిస్తున్న తీరుపై కొందరు పొదుపు మహిళలు బ్యాంకు అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలో అవినీతి చేసిన బుక్‌కీపరులను ఎలా మళ్లీ బ్యాంకుల వెంటా తిప్పుకుంటారంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. లక్షలో పొదుపు మహిళల సొమ్మును స్వాహా చేస్తున్న బుక్ కీపరులపై ఆదారాలతో సహా బ్యాంకు అధికారుల ముంగిట పెట్టిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అన్నదానికి..

2లో

కృష్ణమ్మ నోరు జాగ్రత్త..!

- కబ్జాలు చేయాల్సిన ఖర్మ మాకు పట్టలేదు.. : వైసిపి నాయకులు

ఆదోని, అక్టోబరు 12, ప్రభాతవార్త కృష్ణమ్మ నోరు జాగ్రత్త..కబ్జాలు చేయాల్సిన ఖర్మ మాకు పట్టలేదు..వాస్తవాలను తెలుసుకుని మాట్లాడు..నిజానిజాలు తెలుసుకోకుండ ప్రెస్‌మీట్‌లు పెట్టి లేనిపోనివి కల్పించి మాట్లాడి బురదచల్లడం మానుకోవాలని వైసిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డిలు గుడిసె కృష్ణమ్మపై మండిపడ్డారు. గురువారం 352సర్వేనంబర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 32సం॥లుగా 352సర్వేనంబర్ వివరాలను కొనుగోలు చేసిన పత్రాలను దశ,దశాలుగా జరిగిన అక్రమాలు బినామీ రిజిస్ట్రేషన్లు,ఒక్కొక్క ప్లాటును రెండు,మూడుసార్లు అమ్మిన వివరాలను వెల్లడించారు. స.నం352లో హమీద్ అనే వ్యక్తి చంద్రమ్మ అనే మహిళ ద్వారా రెండెకరాల భూమిని కొనుగోలు చేసి ప్లాట్ వేసి 1991లో 73మందికి విక్రయించారన్నారు. అంతేకాకుండ 73మందికి ప్లాట్లు అమ్మిన హమీద్ మరోమారు 80మందికి ప్లాట్లు అమ్ముకుని డబల్ రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. మరోపక్క ఆబిద్ అనే వ్యక్తి 4.24ఎకరాలను చంద్రమ్మ ద్వారా అగ్రిమెంట్ చేయించుకుని 187మందికి ప్లాట్లు విక్రయించారన్నారు. అలాగే 2016లో హర్ష అనే వ్యక్తి ఇదే భూమిపై ఎన్ఏ చేయించుకుని మరల ప్లాట్లు వేసి అమ్ముకున్నాడని, మరల 2019లో ఎరుకల సూరి అనే వ్యక్తి హమీద్ నుండి 60సెంట్ల భూమిని కొనుగోలు చేసి ప్లాట్లు అమ్ముకున్నారని వివరించారు. ఈ విధంగా మొత్తం నాలుగు ఎకరాల భూమిలో 421మంది భాదితులు డబ్బులు కట్టి ప్లాట్లు ఉన్నాయని,వీరందరు తమకు న్యాయం చేయాలని 2019లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని ఆశ్రయిస్తే ఆయన ఎన్నికల అనంతరం ఈ సమస్యను సిసిఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి పూర్తి వివరాలను తెచ్చి భాదితులందరికి న్యాయం చేసేవిధంగా ఒక్కొక్క ప్లాటును రూ.1.60లక్షలు చెల్లించే విధంగా ఒప్పందం కుదిరిచ్చి తమ ద్వారా చెల్లించారన్నారు. ముఖ్యంగా రిజి స్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం కావడం వల్ల డబ్బులు చెల్లించడం ఆలస్యం అయిందని అంతేతప్ప తాము ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకుండ అన్యాయం చేయలేదన్నారు. ముఖ్యంగా గత రెండురోజుల క్రితం వచ్చిన దత్తాత్రేయ అనే వ్యక్తి 2015లో హమీద్ అనే పేరు ఉన్న వ్యక్తిని అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రేకుకుంట గ్రామం నుంచి తీసుకొచ్చి అదేరోజు ఆధార్ కార్డు నమోదు చేయించి చేసిన ఆధార్ కార్డు ఎన్ఐఏ కాపీ ద్వారా ఆదోనిలో కాకుండ ఎమ్మిగనూరులో ఈ352భూమిలో 50సెంట్ల స్థలానిఇ్న రిజిస్టర్ చేయించుకున్నారని పూర్తిగా తాము పరిశీలిస్తే వెలుగులోకి వచ్చిందన్నారు. కేవలం కుట్రపూరితంగానే దత్తాత్రేయ అనే వ్యక్తిని ఈ సర్వేనంబర్‌లోకి తెచ్చారని ఇది మొత్తం మోసమని దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసలు సంబంధం లేని ఒక వ్యక్తి వచ్చి తనకు న్యాయం చేయాలని ఆత్మహత్యాయత్నంకు పాల్పడితే ఆ సమస్యను వైకాపాకు ఆ పార్టీలో నాయకులపై నింధించడం తగదని వాస్తవాలు తెలుసుకుని మాటాడాలని భూములను కబ్జా చేసే అవసరం ఎమ్మెల్యేకు పార్టీ నాయకులకు లేదని స్పష్టం చేశారు. ఇంకొకసారి ఎవరైనా ఇలాంటి అవాస్తవమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. నిజంగా అన్యాయం జరిగి ఉంటే వారి కోసం పోరాటం చేయాలి తప్ప ఎలాంటి అక్రమాలు చేయకున్నా కబ్జాలు చేయకున్నా చేశారని ఆరోపించడం కృష్ణమ్మ మానుకోవాలని స్పష్టం చేశారు.

శ్రీశైల మల్లన్న హుండి.. ఆదాయం రూ.3.17 కోట్లు

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్12,ప్రభాతవార్త శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు జరిగిన మల్లన్న హుండి లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,17,50,290/-రూపాయల నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 28 రోజులలో సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీల్లో 187 గ్రాముల 300 మీల్లి గ్రాముల బంగారు,06 కేజిల 340 గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా 243-యుఎస్ఏ డాలర్లు,15-యూఎఈ దిరహమ్స్, 05-యూరోస్, 450-ఆస్ట్రేలియా డాలర్లు,40-కెనాడా డాలర్లు, 06-సింగపూర్ డాలర్లు,5-యూరోస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కి ంపును చెపట్టడం జరిగింది.ఈ హుండిల లెక్కింపులొ అన్ని విభాగాల అదికారులు,సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు.

అప్పుల భాద తాళలేక.. రైతు ఆత్మహత్య

దేవనకొండ,అక్టోబరు 12,ప్రభాతవార్త అప్పుల భాద తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పి కోటకొండ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల మేరకు పి కోటకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రైతు జక్కల గిడ్డయ్య(44)అనే రైతు తనకున్న 14ఎకరాల పొలంలో పత్తి,వేరుశనగ,ఆముదం పంటలను సాగు చేశాడు. పంటల పెట్టుబడుల కోసం దాదాపు రూ.10లక్షల మేర అప్పులు చేసినప్పటికీ పంటలు సక్రమంగా రాక తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపం చెంది ఈ నెల 9వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగాడనే విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతిచెందారు. మృతుడికి భార్య,ఒక కొడుకు,ఒక కూతురు ఉన్నారు. మృతుడి భార్య దస్తగిరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పుల భాదతో మృతి చెందిన రైతు గిడ్డయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు,గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ మల్లికార్జున తదితరులు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న రైతు గిడ్డయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రైతు గిడ్డయ్య(ఫైల్‌ఫోటో)

అవినీతి అక్రమాలతో.. పొదుపు మహిళల సొమ్ము స్వహా..!?

(తరువాయి) నిదే ఒక నిదర్శనం. ప్రస్తుతం ఈ కథ అంతా ఎక్కడా జరిగిందని పాఠకులకు ఎదురు చూస్తున్నారా.. పూర్తి వివరాలు తెలుసుకుందాం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఓ బుక్‌కీపర్ తనకు ఉన్న రాజకీయ అండదండలతో పొదుపు మహిళల సొమ్మును లక్షలోఅవినీతి చేసిన్నట్లు విమర్శలు అధికంగా వినపడుతున్నాయి. గ్రామానికి చెందిన కొందరు మహిళలు నేరుగా సంబందించిన శాఖ అధికారులకు గత మూడు నెలల క్రితం సమాచారం అందించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఆ గ్రామానికి చెందిన గ్రూపులు దాదాపుగా 100కు పైగా ఈ బ్యాంకులో లక్షలో రుణాలను పొదుపుమహిళలకు ఇవ్వడం జరిగింది. అయితే ఇక్కడా ప్రతినెల రుణం తీసుకున్న పొదుపు గ్రూపులు క్రమ పద్ధతిలో చెల్లించాల్సి ఉంది. అయితే డబ్బుకోసం ఏమైన చేయవచ్చు అనేది మరోసారి ఈ బుక్ కీపరు రుజువు చేసింది. పొదుపుమహిళల దగ్గర తీసుకున్న డబ్బులు బ్యాంకులో చెల్లించాలని బాధ్యతగా అప్పగిస్తే తన దగ్గర బ్యాంకు ఖాతాల బుక్కులు, పొదుపు మహిళల వివరాలు ఆమె దగ్గరపెట్టుకోని బ్యాంకులో ఈనెల పొదుపు రుణం కట్టానని చెప్పి ఆ డబ్బును బ్యాంకు అధికారులకు చెల్లించకుండానే స్వాహా చేసిందనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. మరికొందరు నష్టపోయిన పొదుపు గ్రూపుల మహిళలు ఈ బుక్ కీపరుపై ఇది వరకే పలుసారులు బ్యాంకు అధికారుల దృష్టికి, సంబందించిన శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. బ్యాంకు అధికారుల పేర్లుచెప్పి వేలకు వేలు వసూలు చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్న బుక్‌కీపరులపై న్యాయమైన విచారణ చేసి పొదుపు మహిళలకు న్యాయం చేసే విదంగా బ్యాంకు, సంబందిత శాఖఅధికారులు చోరవ తీసుకోని న్యాయమైన విచారణ చేయాలని పొదుపు సంఘాల మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

మా బ్యాంకులో అవినీతి జరిగిన్నట్లు నిరూపిస్తే ఉద్యోగానికి రాజీనామ చేస్తా బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జునరెడ్డి... ఆత్మకూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో అవినీతి జరిగిన్నట్లు నిరూపిస్తే నా ఉద్యోగానికి రాజీనామ చేస్తానని బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. కరివేన గ్రామానికి చెందిన బుక్ కీపరు పొదుపు మహిళల డబ్బులు బ్యాంకులో రుణాల పేరుతో చెల్లింపు చేయకుండా ఆ బుక్ కీపరు సొంతంగా డబ్బులు స్వాహా చేస్తుందనే విషయాని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాగా బ్రాంచ్ మేనేజర్ స్పందించి గత మూడు నెలల నుంచి డబ్బులు చెల్లింపులేని గ్రూపులతో సిస్టమ్‌లో అప్‌డేట్ చూసి వారితో డబ్బులు చెల్లింపు చేసే విదంగా చొరవ తీసుకోవడం జరిగిందనితెలిపారు. బ్యాంకు రుణం తీసుకున్న పొదుపు మహిళలు ఎవరిని నమ్మి మోసపోకుండా నేరుగా తమపొదుపు ఖాతాల బుక్కులను తీసుకోని వచ్చి రుణమాఫి చెల్లించే విదంగా చొరవ తీసుకొవాలని విన్నవించారు. లీడర్లు గ్రూపు సభ్యులకు సమాదానం చెప్పాల్సిన బాధ్యత వారిపైఉందన్నారు. కరివేన గ్రామంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేసి బుక్‌కీపరుపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని ప్రభాతవార్తతో తెలిపారు.

ప్రజలు కళ్లను కాపాడుకోవాలి

ఆదోనిటౌన్, అక్టోబర్12, ప్రభాతవార్త : ప్రజలు కళ్లను కాపాడుకోవాలని, కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సభ్యులు సూచించారు. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ మరియు అవోపా ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ప్రతియేడాది అక్టోబర్ రెండో గురువారంరోజున ప్రపంచ దృష్టి దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ప్రపంచ కంటి చూపుకు అవసరమైన అవగాహన డా.క్రిష్ణమూర్తి, డాక్టర్ ఉషారావు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా టీవీలు, ఫోన్‌లు చూడడం, అలాగే కంటిలో చిన్నచిన్న రుగ్మతలు వస్తే కూడా చూపించుకోకుండా ఉండడం, కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయడం, సరైన పోషక ఆహారం తీసుకోకుండా ఉండడం మొదలగు వాటి వల్ల కంటటి జబ్బులు ఎక్కువ అవుతూ ఉన్నాయని చెప్పారు. కంటికి సంబంధించి జబ్బు మొదటి దశలో గుర్తించిన వెంటనే కంటి డాక్టర్‌కు చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, లయన్స్ క్లబ్ తరపున ఆర్‌సీ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, ఆదోని అవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్, సభ్యులు రఘు, ఈరన్నశెట్టి, కేజీ మూర్తి, ఓం ప్రకాష్, మమతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

మహానంది, అక్టోబరు 12, ప్రభాతవార్తః మహానంది క్షేత్రంలో బహుళత్రయోదశి, శివప్రదోషం సందర్భంగా క్షేత్రంలో నందీశ్వరునికి అభిషేకం, పిఠార్చనలు, ప్రదోశకాలంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఇఓ, చైర్మన్, పాలక మండలి సభ్యులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వరల్డ్ అర్థరైటిస్ డే లో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

కర్నూలు అర్బన్, అక్టోబరు 13, ప్రభాతవార్తః వరల్డ్ అర్థరైటిస్ డే సందర్భంగా 600 మందికి పైగా ప్రజలు తమ ఆరోగ్యసమస్యలపై ఉచిత ఆరోగ్య పరీక్షలు సలహాలు, సూచనలు ఉపయోగించుకున్నారని ఈ ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చిందని ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని జెమ్‌కేర్ కామినేని హాస్పటల్స్ ప్రముఖ ఆర్థోఫెడిక్ వైద్యులు సివిఎస్ రవిబాబు, మెడికల్ డైరెక్టరు డా.చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో 600 మందికి పైగా ప్రజలు రూ.3000 విలువైన పరీక్షలు ఉచితంగా ఉపయోగించుకున్నారని వారు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో ఆర్థోఫెడిక్ కన్సల్టేషన్ ఫిజియోథెరపి కన్సల్టేషన్ ఎక్స్‌రే, బోన్ మినరల్ డెన్సిటి (బిఎండి) బిఎంఐ స్క్రీనింగ్ బిపి చెకప్ షుగర్ పరీక్షలు నిర్వహించామన్నారు. నేటి నుండి మూడువారాల వరకు పిఆర్‌పి ఇంజెక్స్‌పై 20 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డా.స్మృతి, డా.బాలమురళీ కృష్ణ, డా.రాంమోహన్, డా.గణేష్, ఆపరేషన్ హెడ్ నదీమ్‌లు పాల్గొన్నారు.

దేవిశరన్నవరాత్రుల పుస్తకావిష్కణ

మహానంది, అక్టోబరు 12, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో దేవిశరన్నవరాత్రుల పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి పుస్తకావిష్కరణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం పుస్తకావిష్కరణ గావించారు. దేవిశరన్నవరాత్రులు ఈనెల 15 నుంచి 23 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు అందులో భాగంగా గురువారం దేవిశరన్నవరాత్రుల పుస్తకాన్ని అవిష్కరించారు. ఈకార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, ధర్మకర్తలు గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయక్రీడాకారులుగా రాణించాలి - హెచ్ఎం మధుసూధనరావు

పగిడ్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్త : ఖో-ఖో క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలనీ జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మదుసూధనరావు అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో క్రీడాకారుల శిక్షణా శిభిరం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలో రాణించి సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. శిక్షణలో మెలుకువలు చేర్చుకోవాలనీ పాఠశాల ప్రధానోధ్యాయులు ఎం.మధుసూధనరావు అన్నారు. రాష్ట్ర అసిస్టెంట్ అడిట్ ఆఫీసర్‌గా ఎన్నికైన బాల గోవిందు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుక్రీడల్లో కూడాను ప్రతిభను నిరూపించుకుని ఉన్నతస్థాయిలో అధిరోహించాలనీ బాల గోవిందు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణారావు, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, పిఈటీ శ్రీధర్‌కుమార్ ,క్రీడాకారులు పాల్గొన్నారు.

హెపిటైటిస్ ప్రాణాంతక వ్యాధి -విద్యార్థులతో అవగాహన సదస్సు

నంద్యాల హాస్పటల్, అక్టోబరు 12,ప్రభాతవార్తః ప్రాణాంతక వ్యాధి అయిన హెపిటైటిస్ వ్యాధి భారీన పడకుండా విద్యార్థులకు వాటి నివారణ, చికిత్స విధానాలు భారీనపడకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ఓడి, ప్రొఫెసర్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. గురువారం రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల అడిటోరియంలో విద్యాసంస్థల అధినేత డా.జి రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు హెపిటైటిస్ వ్యాధి పట్ల కలిగే దుష్పరిణామాలు, ప్రాణాంతక వ్యాధి తొలగించేందుకు సైన్స్‌పరంగా మైక్రో బయాలజి అసిస్టెంటు ప్రొఫెసరు డా.నిషిప్రియ, డా.సచిన్, డా.కిరణ్మయిలు కులంకుశంగా వివరించారు. విద్యార్థులు హెపిటైటిస్ వ్యాధి వల్ల జరిగే పరిణామాలపై విద్యార్థులు పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు చెప్పారు. డా.సురేష్, కళాశాల మేనేజరు ప్రగతిరెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బయ్యతో పాటు పలువురు విద్యార్థులు, బాటనీ, కెమిస్టి అధ్యాపకులు పాల్గొన్నారు.

3 వార్డులో సిసి రోడ్లు ప్రారంభం

నంద్యాల క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్తః నంద్యాల మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు నందు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన రోడ్లను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఆవార్డు కౌన్సిలరు సమ్మద్‌లు ప్రారంభించారు. ముఖ్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులను విడుదల చేయడం జరిగింది. వాటిని నేడు ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి వార్డులో రోడ్డు సమస్యలతో ఇబ్బదులు పడుతున్నారని నేడు రోడ్లను ప్రారంభించడంతో ఆ వార్డు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యలను నేరవేర్చడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం ఏదైత మంచి కార్యక్రమం మొదలుపెట్టారో ఆ కార్యక్రమం ద్వారా సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓల్డ్‌టౌన్‌లో ప్రత్యేక శ్రద్ధతో సచివాలయ పరిధిలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నార. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్ జాకీర్ వుశేన్, కలాం బాష, అరిప్‌నాయక్, తబ్రేజ్, షాదిక్‌బాష, వైసీపీ నాయకులు గోపాల్, దండే సధాకర్, దండే శ్రీను, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి

కౌతాళం,అక్టోబర్ 12,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రజలు తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపిడిఓ సుబ్బరాజు అన్నారు.బుధవారం మండల పరిధిలోని గుడికంబాల గ్రామంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేయనివిధంగా రాష్ట్ర ప్రజలకు ఇంటివద్దకే వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రభుత్వం అ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కావున మండలంలోని ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.డాక్టర్లు వెంకటేశ్వర్లు,అనిల్‌కుమార్,సుజాత ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు.అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన కంటి అద్దాలను అధికారులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్,నాయకులు బసప్పగౌడు,మారెప్ప,ఖాజా,ఆనందు, హనుమయ్య,కిష్టప్ప,పంచాయతీ కార్యదర్శి కరీం,విఆర్ఓ నాగార్జున సచివాలయ సిబ్బంది,ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలకై ఎస్‌టియు పోరాటం

ఆస్పరి,అక్టోబరు 12,ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యలకై ఎస్‌టియు నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని అట్టేకల్,ముత్తుకూరు,శంకరబండ,బిల్లేకల్లు,వలగొండ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సకాలంలో పిఆర్‌సి విడుదల చేయాలని,ఏపిఎఫ్,ఎల్ఐసి లోన్‌లు,ఫైనల్ పేమెంట్,పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం ఎస్‌టియు పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు ఎస్‌టియు సభ్యత్వాన్ని పొందాలని కోరారు. ఎస్‌టియు జిల్లా కౌన్సిల్ నాయకులు లక్ష్మీపతి,రంగవల్లి,కళావతి,చంద్ర తదితరులున్నారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డీలర్లు,అధికారులు

హొళగుంద,అక్టోబరు 12,ప్రభాతవార్త : మండలంలో రేషన్ డీలర్లు,అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పౌరసరఫరాల శాఖ నేడు నిర్లక్ష్యానికి గురి కాబదిందని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నో ప్రతిష్టాత్మక మార్పులు చేసి మెరుగు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ ఇంటివద్దకే బియ్యం సరఫరాను చేస్తుంది. అయితే దీనిని తూట్లు పొడిచే విధంగా డీలర్లు,అధికారులు వ్యవహరిస్తున్నారని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం,పర్యవేక్షణ లోపం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. గతంలో కూడా ఇలాంటి సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల ఉదాసీనత,డీలర్ల నిర్లక్ష్యం వల్ల నేడు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమైన హొళగుందంలో డీలర్ షాప్-31నందు ఈ సమస్య తలెత్తడంతో 6వ వార్డు ప్రజలు తీవ్ర ఆవేదనతో గురువారం ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట అధికారుల నిర్లక్ష్యం వీడాలి..డీలర్లను వెంటనే సస్పెండ్ చేయాలని..బియ్యం వెంటనే పంపిణీ చేయాలనే నినాదాలతో ప్రజలు పెద్దఎత్తున ధర్నా చేశారు. దీంతో తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోజ్‌కుమార్‌లు ధర్నా చేస్తున్న ప్రజలకు 15వ తేదీల్లోపు బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఇలాంటి సంఘటనలు జరుగకుండ శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. 6వ వార్డు ప్రజలకు గత నాలుగు నెలలుగా బియ్యం సరఫరా జరగడం లేదని ఈసమస్యపై ఇదివరకే అధికారులను సంప్రదించగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అయితే అధికారుల పర్యవేక్షణ లోపం,ఉదాసీనత కారణంగా నేడు అదే సమస్య పునరావృతం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు. ఈ ధర్నాలో హమీద్,సుభాన్,అబ్దుల్ రహిమాన్,మంగయ్య,టైలర్ రహిమాన్,ఎస్ఎండి షఫీ,6వ వార్డుప్రజలు పాల్గొన్నారు.

ఏపి ప్రజా ఆత్మగౌరవ వేదిక విద్యార్థుల విభాగం నూతన కమిటీ

ఆదోని రూరల్,అక్టోబరు 12,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక విద్యార్థుల విభాగం నూతన టౌన్ కమిటీ గురువారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో విద్యార్థి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. టౌన్ అధ్యక్షుడిగా ఏ ఉదయ్‌కిరణ్,ఉపాధ్యక్షుడిగా ప్రదీప్,టౌన్ కార్యదర్శిగా కె శేఖర్,ప్రధాన కార్యదర్శిగా వి పరమేష్,ట్రెజరరీలుగా ఎస్‌కె పవన్,కె రాజేష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సి భీమారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఎం కృష్ణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో భద్రతపరమైన చర్యలు - డీఆర్వో కె.మధుసూదన్‌రావు

కర్నూలుకలెక్టరేట్,అక్టోబర్12,ప్రభాతవార్త: కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో భద్రతపరంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని అందుకు అన్ని కార్యాలయాల అధికారులు సహకరించాలని డీఆర్వో మధుసూదన్‌రావు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కార్యాలయ మెయింటెనెన్స్‌కు సంబంధించి ఆయా కార్యాలయాల అధికారులతో డీఆర్వో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టరేట్ కాంప్లెక్స్ దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉండడం వల్ల చాలా గేట్లు ఉండడంతో భద్రతపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులకు సూచించారు.కలెక్టరేట్‌లోని కార్యాలయ సిబ్బంది కాకుండా అవసరంలేని వారు కూడా రాత్రి వేళల్లో సంచరిస్తున్నందున భద్రతపరంగా చర్యలు తీసుకోవాలని అలాగే ఆయాశాఖల అధికారులు తమ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతిఒక్క సిబ్బంది ఖచ్చితంగా ఐడీ కార్డులు ధరించి కార్యాలయాలకు రావాలని పేర్కొన్నారు.ఐడీ కార్డులులేని సిబ్బందికి ఆయా కార్యాలయాల హెచ్‌వోడీలు మంజూరు చేయాలని తెలిపారు.కార్యాలయాల వాహనాల పార్కింగ్‌ను రెండు రోజుల్లో ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సీఐలు ప్రసాద్,మురళీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ కలెక్టర్ కాంప్లెక్స్‌లో ఏడు గేట్లు ఉన్నాయని కలెక్టర్ ఆఫీస్‌లో 50శాతం మంది ఏ అవసరం లేని వ్యక్తులే ఉంటున్నారని రాత్రివేళల్లో కూడా అపరిచితులు సంచరిస్తున్నారని అలాంటి వారిని గుర్తించేందుకు పోలీస్ సిబ్బందిని పెంచి తగు చర్యలు తీసుకుంటామని,సీసీ కెమెరాలను పెంచి కలెక్టర్ కాంప్లెక్స్ భద్రతపరంగా పరిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన ముఖ్యమైన గేట్లను మాత్రమే ఉంచబోతున్నామని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగరాజు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ కాంప్లెక్స్ గేట్లను పరిసర ప్రాంతాలను డీఆర్వో,ఆర్‌అండ్‌బీ ఎస్ఈ,సీఐలు పరిశీలించి ఎక్కడెక్కడ చర్యలు తీసుకోవాలనో తెలుపుతామన్నారు.

మదర్ థేరిసా చారిటబుల్ ట్రస్టు ప్రారంభం

ఆత్మకూరు అక్టోబర్12,ప్రభాతవార్త: పట్టణంలోని గరీబ్‌నగర్‌లో మధర్ థేరిసా చారిటబుల్ ట్రస్టును ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, 19వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరిలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ట్రస్టులు ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ థేరిసా చారిటబుల్ ట్రస్టు పౌండేషన్ నిర్వహాకులు ప్రతాప్, తిమ్మయ్య, రేణుక, సాయిరాం, చాంద్‌బాష, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ

బనగానపల్లెరూరల్,అక్టోబర్12,ప్రభాతవార్త: టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 7.30గంటలకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి గురువారం తెలియజేశారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి పాల్గొనడం జరుగుతుందన్నారు.కావునా బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు.

జలజీవన్ ద్వారా ఇంటింటికి తాగునీటి సరఫరా - బండి బ్రహ్మానందరెడ్డి

బనగానపల్లె,అక్టోబర్12,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిని ఏర్పాటు చేస్తున్నట్లు యాగంటిపల్లె వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి అన్నారు.గురువారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి సర్పంచ్ బండి వరలక్ష్మి,బండి బ్రహ్మానందరెడ్డిలు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ.32లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.ట్యాంకు నిర్మాణం పూర్తిచేసి గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమంతోపాటు గ్రామాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని వారు చెప్పారు.ఇందులో భాగంగానే జలజీవన్ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారని వారు తెలిపారు.యాగంటిపల్లె గ్రామంలో సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని ఇప్పటికే డ్రైనేజీ,సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు.ప్రస్తుతం ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం పూర్తయితే ఎన్నో ఏళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.ప్రజలు కూడా గ్రామాభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులను గుర్తించాలని వారన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని,ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలను మళ్లీ గెలిపించుకుంటేనే ఈ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగుతాయని వారన్నారు.అధికారం కోసం ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని వారు కోరారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని అన్ని వర్గాల వారికి కులమతాలు చూడకుండా సంక్షేమ పథకాలు ఇచ్చి మేలు చేశారని ఈ మేలును మరవరాదని వారన్నారు.ఈ కార్యక్రమంల

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

హాలహర్వి,అక్టోబరు 12,ప్రభాతవార్త గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపిడిఓ ఆంటోని అన్నారు. గురువారం మండల పరిధిలోని గూళ్యం సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 600మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండ కంటిచూపు లోపమున్న వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంటోని మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులు ఎప్పటికప్పుడు వైద్యాధికారులను సంప్రదించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలిగమ్మ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,ఈఓపిఆర్‌డి మల్లికార్జున,వైద్యాధికారులు మసూద్‌వలి,తిప్పన్న,వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు,మహిళా పోలీసు శాంతి తదితరులున్నారు.

అధికారంలోకి రానున్నని తెలుగుదేశం పార్టీ

నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ - మాండ్ర

పగిడ్యాల, అక్టోబరు 12 ప్రభాతవార్త : రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం తద్యమనీ ప్రతి తెలుగుదేశంపార్టీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలనీ నంద్యాల పార్లమెంటు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో తెలుగుదేశం పార్టీ నాయకులుపుల్యాల రాజశేఖరెడ్డి స్వగృహంలో గురువారం తెలుగుదేశం పార్టీ కుటుంబసాధికార సారథుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ భవిషత్తుకు గ్యారంటీ బాబు షూరిటీ కరపత్రాలను అందజేయాలన్నారు. భూతు కమిటీ సభ్యులు ప్రతిరోజు ప్రతి ఇంటికి తిరిగి ప్రతి ఓటరును కలిసి మినీమ్యానిపెస్టులో ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు అధికారంలోకి వస్తేతప్పనిసరిగా అమలు చేస్తామనీ ప్రజలకు తెలియజేయాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా అంకితభావంతో కష్టపడి పనిచేస్తే తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యమన్నారు. ఇంటింటికి తిరుగుతున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌పార్టీ వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయడంతోపాటు తెలుగుదేశంపార్టీ గతంలో అభివృద్ధిచేసిన పనులు అధికారంలోకి వస్తే చేయబోయేఅభివృద్ధి పథకాలను సవివరంగా వివరించవలసిన బాధ్యత ఎంతైనావుందన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు మాండ్ర శివానందరెడ్డి దశ,దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి,జయసూర్య, పుల్యాల వాసురెడ్డి, బొగ్గు దామోదరెడ్డి, సిరిగౌడు, లోకానందరెడ్డి, రామిరెడ్డి, మురుతజావలి, పగడం శేఖర్, నాగరాజు, మదు, ప్రవీణ్ కుమార్,గని మండలంలోని వివిధగ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేవనకొండ పోలీస్‌స్టేషన్‌ను పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలి

దేవనకొండ,అక్టోబరు 12,ప్రభాతవార్త : దేవనకొండ పోలీస్‌స్టేషన్‌ను పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలకు ఆలూరు సర్కిల్ దాదాపు 60నుండి70కి.మీల దూరం అవుతుందన్నారు. దేవనకొండ మండల ప్రజలు ఆలూరు సర్కిల్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని దేవనకొండ మండలం డోన్ నియోజకవర్గంలో ఉన్నప్పుడు కూడా పత్తికొండ సర్కిల్‌లోనే ఉండేదని కావున ఇప్పుడు కూడా పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలని అన్నారు. బడిగింజల రంగన్న, ఉచ్చిరప్ప,రామారావు నాయుడు,సర్పంచ్‌లు భాస్కర్,చిన్న రామప్ప,నాగరాజుగౌడ్,యూనిట్ ఇంచార్జ్‌లు రాజశేఖర్ గౌడ్,రాజగోపాల్ గౌడ్ తదితరులున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..పేద ప్రజలకు రక్ష

వగరూరు(మంత్రాలయం),అక్టోబర్ 12,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్ష అని ఎంపిడిఓ మణిమంజరి అన్నారు.బుధవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బాధపడుతున్న వ్యాధులను బాగుచేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులైన బిపి,షుగర్,కిడ్నీ సమస్యలు,జ్వరం తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ వైద్యాధికారులుఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారన్నారు.కావున ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు భావన,గోవిందమ్మ, వసంతకుమారి,సురేష్,వైసిపి నాయకులు వీరారెడ్డి,సర్పంచ్ లింగారెడ్డి,శేషిరెడ్డి,జయరామిరెడ్డి,జనార్దన్‌రెడ్డి,లక్ష్మిరెడ్డి, నరి ్సరెడ్డి,రంగారెడ్డి,డీలర్ వీరనాగుడు,కోలే మాభాష తదితరులు పాల్గొన్నారు.

పసుపుల గ్రామంలో మేరా మట్టి-మేరా దేశ్

కర్నూలు రూరల్,అక్టోబరు 12,ప్రభాతవార్త : మండల పరిధిలోని పసుపుల గ్రామంలో బిజెపి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ఆదేశాల మేరకు బుధవారం మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బిజెపి నాయకులు తెలిపారు. బుధవారం కోడుమూరు అసెంబ్లీ కన్వినర్ సద్దల మధు కిషోర్ ఆధ్వర్యంలో పసుపుల శక్తి కేంద్ర పరిధిలోని పోలింగ్ బూత్ 74,75,76,77,78లలో మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,అలాగే కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ ఆదేశాల మేరకు కార్య క్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ మండల యువ మోర్చ ప్రధాన కార్యదర్శి విక్రమ్,మండల కార్యదర్శి రామచంద్రనాయుడు,ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మనోహర్,శేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన ఎల్లార్తి ఉరుసు

హొళగుంద,అక్టోబరు 12,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి,షాషావలి దర్గాల ఉరుసు గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా మైనార్టీ ఆఫీసర్ సబిహా పర్విన్,ఈఓ అబ్దుల్ రహిమాన్‌లు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా హజరత్ షేక్షావలి,షాషావలి దర్గా ఉరుసు అశేష జనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి నూర్‌బాబా ఆధ్వర్యంలో ఉదయం 4.30గంటలకు గంధంతో ఊరేగింపు నిర్వహించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో తాగునీరు సౌకర్యం కల్పించి శానిటేషన్ పనులు చేయించినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ గత రెండుమూడు రోజుల నుండి చూస్తున్నామన్నారు. భక్తులకు ఏవైన సమస్యలుంటే పోలీసులు లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మహమ్మద్ ఖాద్రీ ఉరవకొండ,కెఎస్ఎస్‌వి నూర్ బాబా పెనుగొండ,కెఎస్ఎస్ ఇబాదుల్లా ఉసేని ఖాద్రీ కదిరి,సయ్యద్ గౌస్ మోయిద్దీన్ ఖాద్రీ దాదాకొండ,సయ్యద్ అక్బర్ పీర్ ముక్తి కడప తాతల ఆశీస్సులతో ఉరుసు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ఆస్పరి,అక్టోబరు 12,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదప్రజలకు ఓ వరంలాంటిదని డాక్టర్ రఘురాంరెడ్డి,ఎంపిటిసి రాధాకృష్ణలు అన్నారు. గురువారం మండల పరిధిలోని చిగలి గ్రామంలో సర్పంచ్ జయమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రజల వద్దకే వైద్యులు వచ్చారని ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేస్తారన్నారు. అనంతరం డాక్టర్లు మాధవిలత,బాలకృష్ణా రెడ్డి,గీతావాణి,గోపాలం ప్రణయ్‌లు పాల్గొని వైద్యసేవలు అందించారన్నారు. రోగులకు రక్తపరీక్షలు తీసి షుగర్,బిపి,కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జెసిఎస్ కన్వినర్ బసవరాజు,డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి,పంచాయతీ కార్యదర్శి 00,విఆర్ఓ 00,సిహెచ్ఓ మారుతి ప్రసాద్,ఏఎన్ఎంలు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలకు సర్వం సిద్ధం

నందికొట్కూరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీచక్రసహిత వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. గురువారం మహోత్సవాల పత్రికలను కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ నెల 15నుండి 24వ తేదీ వరకు అమ్మవారు రోజు ఒక అలంకారంలో దర్శన మిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. 15న శ్రీలలితాత్రిపుర సుందరీదేవి,16న శ్రీఅన్నపూర్ణదేవి,17న శ్రీభవానిదేవి, 18న శ్రీసంతానలక్ష్మిదేవి, 19న శ్రీధనలక్ష్మిదేవి,20న శ్రీశారదాదేవి, 21న శ్రీగోదాదేవి, 22న శ్రీదుర్గాదేవి,23న శ్రీకాళికాంబిదేవి, 24నశ్రీవిజయలక్ష్మిదేవిగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారని అర్చకులు తెలిపారు.

'జగనన్న సురక్షతో ప్రజల ఆరోగ్యం పదిలం - అంబటి'

బందార్లపల్లె(కొలిమిగుండ్ల), అక్టోబరు 12, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంతో ప్రజల ఆరోగ్యం పదిలమవుతుందని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్వి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బందార్లపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ శివరామిరెడ్డి, వైసీపీ యువ నాయకులు పేరం నందకిశోర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పేరం సత్యాల్‌రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 200మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కొలిమిగుండ్ల మండల పిహెచ్‌సీ వైద్యులు డా.రాజ్‌కుమార్‌తో పాటు పలువురు డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చూపులేని వృద్ధులకు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాదరెడ్డి, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి పైసా ఖర్చు లేకుండ వైద్యం..

తుగ్గలి,అక్టోబరు 12,ప్రభాతవార్త : పేదవాడికి పైసా ఖర్చు లేకుండ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఉచితంగా ఖరీదైన వైద్యం అందిస్తున్నారని వైసిపి నాయకుడు కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దార్ రవి అధ్యక్షతన ఎంపిటిసి ఆవుల ఆదిలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభ్యాగం అని అన్నారు. ప్రజలకు వైద్యం రాను రాను అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిందని, పేదలకు జబ్బు చేస్తే నయం చేసుకోవడానికి ఆస్తులను అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్న నేటి దినాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పైసా ఖర్చు లేకుండ వైద్యులను తమ గ్రామానికి పంపించి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ రోగానికి సరిపడే మందులను ఉచితంగా ఇస్తూ మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ద్వారా పట్టణాల్లోనున్న కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వినర్ హనుమంతరెడ్డి,లాలు నాయక్,రమేష్,అల్లా బకాష్,మాజీ ఎంపిటిసి రామాంజనేయులు,వైద్యాధికారిణి ప్రతిమ,పంచాయతీ సెక్రటరీ గోపాల్, విఆర్ఓ కిరణ్,వైద్యసిబ్బంది, ఆశాలు,ఆశాలు,అంగన్‌వాడీలు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

12వ తేది వచ్చినా జీతాలు లేవా...

నంద్యాల విద్య, అక్టోబరు 12, ప్రభాతవార్తః రాష్ట్రంలోనే జిల్లాలోని ఉపాధ్యాయులకు 12వ తేది వచ్చినా జీతాలు వేయకపోవడం చాల బాధకరమని ప్రెండ్లి ప్రభుత్వం అని పైకిచెబుతూ ఉపాధ్యాయులను మానసికంగా వేదనకు గురిచేసే ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల బాధను అర్థం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కరువుభత్యాలను విడుదల చేయాలని ఎపీటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, అధ్యక్షులు రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఏపీటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులుగా శివలింగమయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగేంద్ర అచారి, ఉపాధ్యక్షులు మధుసూధన్‌రావు, శ్రీదేవి, లింగమయ్య, మాదవ్, బాలునాయక్, కార్యదర్శులుగా సుదర్శన్, చక్రపాణి, ఉదయ్‌కిరణ్, నాగలక్ష్మి, సామన్న, జిల్లా కౌన్సిలర్లుగా ఆదినారాయణ, మల్కిరాముడు, లక్ష్మయ్య, బాలమద్దిలేటి, వజ్ర కుమారి, దస్తగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరి చేత ఎన్నికల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డిలు ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు.

అండగా నిలవాలని ప్రచార కార్యక్రమం

బనగానపల్లెరూరల్,అక్టోబర్12,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమాన్ని బనగా నపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి అధ్యక్షతన టీడీపీ నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ మేరకు పట్టణంలోని స్థానిక శ్రీరామ రైస్‌మిల్ ప్రాంతంలో గురువారం టీడీపీ శ్రేణులు ప్రతి ఇంటింటికి వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాలను పంపిణీ చేశారు.అలాగే ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అక్కడి ప్రజలకు వివరించారు.అనంతరం చంద్రబాబుకు అండగా నిలవాలంటూ రానున్న ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు కోరారు. పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,ఠాగూర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటిసర్వే

ఆత్మకూరు అక్టోబర్12,ప్రభాతవార్త: ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సాజిద పిర్దోస్ అన్నారు. గురువారం పట్టణంలోని 2, 5, 4, 11 సచివాలయాల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2, 5, 4, 11 సచివాలయాల పరిధిలో సర్వేపై విచారణ చేయడం జరిగిందన్నారు. ఈ సర్వేలో ఏఎన్ఎంలు సుజాతబాయి, నాగమల్లేశ్వరి, కావ్య, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ప్యాపిలి అక్టోబరు12(ప్రభాతవార్త): ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల బిజెపి అధ్యక్షులు బి.దామోదర్‌నాయుడు కోరారు. ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం అత్యంత వెనకబడిన ప్రాంతమని, బతుకు తెరువు కోసం ప్రజలు వలసలు వెళ్ళుతారని పేర్కొన్నారు. ఖరీఫ్‌లో వర్షాలు రాక రైతులు పంటలను నష్టపోయారని, ఎకరాలకు నష్టపరిహారం కింద 25వేల రూపాయల ప్రకారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలని కలచట్ల, చిన్నపూదెళ్ల, పెద్దపూదెళ్ల, మెట్టుపల్లె, రంగాపురం, చంద్రపల్లె, బావిపల్లె, కొమ్మెమర్రి, పెద్దపాయి, పీఆర్.పల్లి గ్రామాలలో వేరుశెనగ, కంది, పత్తి పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడ రావడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కెసి.మద్దిలేటి, జిల్లా ఉపాధ్యాక్షులు వడ్డె మహరాజ్, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మైనార్టిమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా చాందినీ

కోవెలకుంట్ల,అక్టోబరు 12,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టి కోసం నిత్యము శ్రమిస్తున్న సినియర్ నాయకురాలు షేక్ చాందినీని బిజేపి మైనార్టి మోర్చా కార్యవర్గ సభ్యురాలుగా ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటిపురందేశ్వరి ఎంపిక చేశారు. బిజేపి పార్టి సీనియర్ నాయకురాలు పేరొంది నిత్యము బిజేపి పార్టి అభ్యున్నతి కోసం కృషి పలితముగా చాందినీకి అదిష్టానము ఈ పదవిని కట్టబెట్టింది, ఈసందర్భముగా అమె మాట్లాడుతూ తన ఎంతో నమ్మకముతో రాష్ట్ర కార్యవర్గ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షరాలు పురందేశ్వరి, అలాగే జిల్లా అధ్యక్షరాలు బైరెడ్డి శబరి చాందినీ కృతజ్ఞతలు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఉరుకుంద విద్యార్థులు ఎంపిక

కౌతాళంరూరల్, అక్టోబర్12, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సునీతాదేవి తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గట్టూరి హనుమంతు, గాయత్రి, మాల హైమావతి, రామకృష్ణలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల ఎంపిక పట్ల గ్రామస్తులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ ఈరన్న, పీఈటీ రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం - ఎంపిపి

పత్తికొండ,అక్టోబర్12,ప్రభాతవార్త: పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ ఎంపిపి నారాయణదాస్ అన్నారు. గురువారం మండలంలోని పులికొండ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవల్లో భాగంగా ప్రతి పేదవాడి ఇంటి వద్దకే వైద్యసేవలను ఈ ప్రభుత్వం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ప్రతి వ్యక్తి బీపీ,షుగర్,ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని ఆయన తెలియజేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టి.ఎం.డి.హుసేన్,సర్పంచ్ అనసూయమ్మ,మండల కన్వీనర్ కారం నాగరాజు,పత్తికొండ మాజీ సర్పంచ్ సోమశేఖర్,ఎంపిడివో కవిత,పంచాయతీ కార్యదర్శి మునిస్వామి,డాక్టర్ శ్యామలా,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ,తిప్పన్న,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ప్రాజెక్టు పాఠశాలగా కోసిగి మోడల్ స్కూల్ ఎంపిక

కోసిగి, అక్టోబరు 12, ప్రభాతవార్త : ఎనర్జీ క్లబ్ యాక్టివిటీస్‌లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్టు కు సంబందించి జిల్లాలో బెస్ట్ ప్రాజెక్టు పాఠశాలగా కోసిగి ఏపి మోడల్ స్కూల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డి గురువారం విలేకర్లకు తెలిపారు..రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబరు 22 నుండి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల 23వ వరకు జరిపిన ఎనర్జీ యాక్టివీటీస్ ప్రాజెక్టులకు రాష్ట్రంలోని 156 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.. కాగా ఈ ప్రాజెక్టులకు సంబందించి రాష్ట్రంలో 15 మోడల్ పాఠశాలలను ఉత్తమ ప్రాజెక్టు పాఠశాలలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.. ఇందులో కర్నూలు జిల్లాకు కేవలం కోసిగి ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఎనర్జీ యాక్టివీటీస్ ప్రాజెక్టు బెస్ట్ ప్రాజెక్టుగా జిల్లా స్థాయిలో ఎంపికైనట్లు తెలిపారు.. ఈ విజయాన్ని పురస్కరించుకుని కోసిగిలో విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీని నిర్వహిం చారు.. అనంతరం ఎనర్జీ వినియోగం, పొదుపుపై విద్యుత్ అధికారులు లైన్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో విద్యా ర్థులకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా హాజరైన విద్యుత్ సిబ్బందిని పాఠశాల యాజమాన్యం సన్మానించారు..

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ఆదోనిటౌన్, అక్టోబర్12, ప్రభాతవార్త ; పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే సాధ్యమయ్యిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువ

గోల్డ్‌మెడల్ సాధించిన నంద్యాల జిల్లా పోలీస్ డాగ్స్‌మార్ల్స్

నంద్యాల క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలో ఏదైనా దొంగతనం, హత్య, బాంబుపేళ్లులు, టెంపుల్ లూటీలు, విఐపి బందోబస్తులు జరిగినప్పుడు మన నంద్యాల జిల్లా శిక్షణ పొందిన డాగ్‌లను ఆంధ్రప్రదేశ్ డిజిపి అదేశాల మేరకు డా.సుమిత్ సునీల్ గర్డ్ ఐపిఎస్ ఇంటలిజేన్సి సెక్యూరిటి ఏపీలో శిక్షణ పొందేందుకే పోలీసు డాగ్‌లను కేటాయించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈశిక్షణలో భాగంగా అత్యంత ప్రతిభను కనబరిచి గోల్డ్‌మెడల్ సంపాదించి ట్రైనింగ్ పూర్తిచేసుకొని నంద్యాల జిల్లాకు వచ్చిన ట్రాకర్ విభాగంలో గోల్డ్ మెడల్ సంపాదించిన డాగ్‌మార్ల్స్ డ్యానీ హాండర్ ఏ స్వాములు, టి మధు, సుధాకర్‌లను ఎక్స్‌పోజివ్ విభాగంలో డాగ్ హానీ లాబ్రర్ ట్రివర్ ఫిమెల్ దాని హాండ్రాల్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు. శిక్షణ పూర్తిచేసుకొని వచ్చిన పోలీస్ డాగ్‌ల యొక్క పనితీరును ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ రంగముని, ఎస్బీ డిఎస్పీ సంతోష్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ల సుధాకర్, శ్రీనివాసులు, మంజునాథ్‌రెడ్డి, ఆర్ఐలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

కర్నూలు రూరల్,అక్టోబరు 12,ప్రభాతవార్త : కర్నూలు మండల ప్రజా పరిషత్ భవనంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డి వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మండల ఎంపిడిఓ అజాంఖాన్ ఆద్వర్యంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ముందుగా ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులందరు రెండు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి తప్పకుండ హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఎన్నో కోట్లను ఖర్చుపెట్టి ప్రజలకు ఇబ్బంది కలుగకుండ పలు కార్యక్రమాలు ప్రారంభిస్తుందని వాటన్నింటినీ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని అధికారులందరు ప్రజాప్రతినిధులకు తెలియచెప్పాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ,వైద్య శాఖ,పశు వైద్యశాల అధికారులు,వ్యవసాయ శాఖ,మహిళా శిశు సంరక్షణ శాఖ అధికారులు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు,వారి శాఖల పరిధిలో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలను సమావేశంలో తెలిపారు. మండల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరుకాని ఎంపిటిసిలపై చర్యలు తీసుకుంటాం : అజాంఖాన్

మండల సర్వసభ్య సమావేశానికి వరుసగా మూడుసార్లు హాజరు కానీ ఆయా గ్రామాల ఎంపిటిసిలకు గతంలో రాత పూర్వకంగా నోటీసులు అందచేశామని, ఎంపిటిసిలు వరుసగా ఆరుసార్లు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాకపోతే వారిపై నిబంధనల మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ అజాంఖాన్ తెలిపారు.

13న గోనెగండ్లలో జగనన్నకు చెబుదాం..

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఆదోని రూరల్,అక్టోబరు 12,ప్రభాతవార్త : ఈ నెల 13వ తేదీన గోనెగండ్ల మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ డా.జి సృజన ఆద్వర్యంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యలు,వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు.

కోలాహాలంగా జగనన్న ఇళ్ళ ప్రారంభోత్సవం

నందికొట్కూరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలందరికి ఇళ్ళు పథకం పేరుతో జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఇళ్ళ ప్రారంభోత్సవం కోలాహాలంగా జరిగింది. గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహూల్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసిన నూతన ఇళ్ళను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 7.43లక్షల ఇళ్ళను పూర్తి చేయడం జరిగిందని, నంద్యాల జిల్లాలో ఇళ్ళ నిర్మాణంలో నందికొట్కూరు ప్రథమ స్థానంలో ఉందని మిగిలిన వారు కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మేల్సీ ఇషాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుబాష్‌చంద్రబోస్, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ సుకూర్, తహాసిల్దార్ రాజశేఖర్‌బాబు, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రహాత్, మున్సిపల్ వైస్ చైర్మన్లు మొల్లరబ్బానీ, ప్రశాంతి, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో నిరుపేదల ఇళ్ల వద్దకే వైద్యసేవలు

వెల్దుర్తి,అక్టోబర్12,ప్రభాతవార్త : జగనన్న ప్రభుత్వంలో నిరుపేదల ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల్లోని చెరుకులపాడు, చిట్యాల గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డిలతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల మౌలికవసతులతో పాటు అభివృద్ధిపనులు చేయించడం జరిగిందన్నారు. ఫ్యామిలి డాక్టర్ ఇంటింటికి వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో సముచిత స్థానం పొందాడన్నారు. రానున్న రోజుల్లో మనమంతా కలిసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచేందుకే మీ అందరి ఆశీస్సులు కావాలన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష పత్రాన్ని ఎమ్మెల్యే వృద్ధురాలికి అందించారు. ఈ వైద్యసేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,కంగాటి శివారెడ్డి,జడ్పీటిసి సభ్యురాలు కెఇ సుభాషిణి,వైఎస్ ఎంపిపి రాజేశ్వరి,సర్పంచులు రాములమ్మ,మల్లికార్జున,డిటి ప్రసాద్‌రాజు,ఇఒఆర్డీ నరసింహులు,పిఎస్ రాధిక,వైద్యులు,ఎంపిటిసిలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమమే మా అజెండా : ఎమ్మెల్యే

- రూ.2.57కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

చాగలమర్రి,అక్టోబర్12,ప్రభాతవార్త: అభివృద్ధి,సంక్షేమమే మా ప్రభుత్వ అజెండా అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నేలంపాడు,రాంపల్లె,పెద్దబోధనం గ్రామాల్లో రూ.2.57కోట్ల నిధులతో సచివాలయం,ఆయుష్మాన్,రైతు భరోసా కేంద్రాలను,సీసీ రోడ్లు,40వ జాతీయ రహదారి నుండి నేలంపాడు వరకు తారురోడ్డు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ పొన్నతోట ప్రతాప్‌రెడ్డి,నాయకులు నారాయణరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,గుండు సాహెబ్,నాగేశ్వరరావు, బాషాల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి అనంతరం గ్రామ చివరి నుండి సచివాలయ భవనం వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు. అక్కడ రైతుభరోసా కేంద్రం,సీసీ రోడ్లు,సచివాలయం,ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేలంపాడు గ్రామంలో గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఒకప్పుడు గ్రామం పూర్తిగా భూమా వర్గానికి మద్దతుగా కొనసాగిందని అప్పట్లో ఎన్ని కోట్ల అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించాలన్నారు. నేలంపాడు రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ఏఎంసీ నిధులు రూ.1.30కోట్లతో జాతీయ రహదారి నుండి నేలంపాడు గ్రామం వరకు తారురోడ్డు వేయడం జరిగిందన్నారు. గంగుల వర్గానికి చెందిన పొన్నతోట ప్రతాప్‌రెడ్డి సర్పంచ్ కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం వల్ల ఇన్ని పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం,మతం, వర్గం,పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తాలుకాలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా కూడా ప్రతిపక్షాలు కళ్లుమూసుకుని అభివృద్ధి జరగడంలేదనడం హాస్యస్పందంగా ఉందన్నారు. కొందరు పగటివేషగాళ్ల మాదిరి వచ్చి నలుగు గులకరాల్లు వేస్తే అభివృద్ధి జరిగినట్లు కాదని విమర్శించారు. అభివృద్ధితో సంక్షేమం ప్రజలకు అందించడం మా ప్రభుత్వం ముందుంటుందన్నారు. గ్రామాల్లో తిరిగి కళ్లుతెరిచరి చూస్తే అభివృద్ధి కనపడుతుందన్నారు. అభివృద్ధి చేశాం కనుకనే 175కు 175 స్థానాలు సాధిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సగర్వంగా చెబుతున్నరన్నారు. కొందరు చెప్పే కల్లబొల్లిమాటలకు ప్రజలు మోసపోవద్దని తెలిపారు. అభివృద్ధి అంటే ఎందో తెలియని ఆళ్లగడ్డ తాలుకా ప్రజలకు అభివృద్ధి చేసి చూపించామన్నారు. తమకు అభివృద్ధి చేయడం తప్పా మాటలు చెప్పడం చేతకాదన్నారు. అలాగే రాంపల్లె గ్రామంలో రూ.7లక్షలతో సీసీ రోడ్లు,పెద్దబోధనం గ్రామంలో ఆయుష్మాన్ భవనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎంత అభివృద్ధి జరిగిందని ప్రజలు గమనించి మారోమారు తమను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గతంలో వరదల వల్ల నష్టపోయిన బాధితులందరిని ఆదుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి చేశాం ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలను కోరారు. రాంపల్లెలో సీసీ రోడ్డును తోపుల నరసింహులు,రమణల ఆధ్వర్యంలో, పెద్దబోధనంలో ఆయుష్మాన్ భవనాన్ని సర్పంచ్ ముడియం శివమ్మ,ఎంపిటిసి నరసింహులు,వెంకట్రామిరెడ్డి,నాయుడు,నారపురెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు,జెడ్పీటీసీ లక్ష్మిదేవమ్మ,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిటిసిలు పత్తినారాయణ,లక్ష్మిరెడ్డి,దేబమ్మ,నాయకులు గణేష్‌రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి,సర్పంచ్ గోవిందయ్య,మేకల రమేష్,మేకల రఘురామయ్య,నరసింహుడు, వెంకటసుబ్బారెడ్డి,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,బాల ఉసేన్‌రెడ్డి,మల్లారెడ్డి,బొల్లు భాస్కర్, ఏసన్న,వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న స్పేషల్ చీఫ్ సెక్రటరి

శ్రీశైలంప్రాజేక్టు,అక్టోబర్12,ప్రభాతవార్త : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారంనాడు ఆర్.కరికలవలన్ ఐఎఎస్,స్పేషల్ చీఫ్ సెక్రటరి మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా ్నరు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్థ ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ అదికారులు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

తికారెడ్డి తనయుడికి తప్పిన ప్రమాదం

- ముళ్ళపొదల్లోకి దూసుకెళ్ళిన కారు

- తప్పిన ప్రాణాపాయం

- ఊపిరి పీల్చుకున్న దివాకర్‌రెడ్డి

కౌతాళం,అక్టోబర్ 12,ప్రభాతవార్త: మంత్రాలయం నియోజకర్గం టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి తనయుడు దివాకర్‌రెడ్డికి ప్రాణాపాయం తప్పింది. తాను ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ముళ్ళపొదల్లోకి దూసుకెళ్ళడంతో అదృష్టదశాత్తు దివాకర్‌రెడ్డి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. వివరాల మేరకు తెలుగు యువత నాయకుడు దివాకర్‌రెడ్డి టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని ఎరిగేర గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలందరూ ముక్తఖంఠంతో ఖండించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముగించుకొని తిరుగు ప్రయాణంలో అకస్మాత్తుగా దివాకర్‌రెడ్డి ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న ముళ్ళపొదల్లోకి దూసుకెళ్ళింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరుగకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అక్కడనుండి దివాకర్‌రెడ్డి వేరే కారులో తమ ఊరికి వెళ్ళిపోయారు.

'ఫీల్డ్‌కు వెళ్లడంతోనే కార్యాలయానికి తాళం- పశువైధ్యాధికారిణి'

కొలిమిగుండ్ల, అక్టోబరు 12, ప్రభాతవార్త మండలంలోని నందిపాడు గ్రామంలో రైతు పిర్యాదుతో పశువుల అత్యవసర చికిత్స కోసం ఫీల్డ్‌కు వెళ్లడంతోనే మంగళవారం ఉదయం పశువైద్యశాలకు కొంతసేపు తాళం వేయడం జరిగిందని కొలిమిగుండ్ల పశువైద్యశాల పశువైధ్యాధికారిణి డా.పద్మావతి వివరించారు. గురువారం ఆమె మాట్లాడుతూ పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్ వంటి ఇతర సిబ్బంది ఎవ్వరూ లేరని, కేవలం డాక్టర్‌గా ఆసుపత్రి మొత్తానికి తానొక్కదాన్నే బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వాస్తవానికి మంగళవారం 8గంటలకే తాను విధులకు హాజరయ్యానని నందిపాడు గ్రామంలో ప్రసాద్ అనే రైతు పశువుకు అత్యవసర చికిత్స అవసరమైనందునే అక్కడికి వెళ్లి వచ్చేసరికి కాస్తా ఆలస్యమైనట్లు వివరించారు. 10గంటల తరువాత తిరిగి కార్యాలయానికి చేరుకొని యధావిధిగా రైతులకు సేవలు అందించినట్లు డా.పద్మావతి తెలిపారు.

భార్యాభర్తల పై కేసు నమోదు

బనగానపల్లెరూరల్,అక్టోబర్12,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బీరవోలు గ్రామానికి చెందిన పార్సపు సుబ్బరాయుడు మరియు ఆలమూరు గ్రామానికి చెందిన మల్లు జయప్రకాష్‌రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు వడ్ల వ్యాపారంలో కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తుంటారు. ఈ మేరకు విజయవాడకు చెందిన లక్ష్మికిరణ్మయి ట్రేడర్స్‌కు యజమానులైన లక్ష్మికిరణ్మయి మరియు ఆమె భర్త సుబ్రహ్మణ్యం గుప్తాలు వారికి పరిచయమయ్యారు. అదే విధంగా వారు పరిచయం అయ్యాక మాకు వడ్లు పంపిస్తే ఒక నెల రోజుల వ్యవధిలో డబ్బులు చెల్లిస్తామని చెప్పి 7/12/2022వ తేది నుండి 23/12/2022 తేది మధ్యలో బీరవోలు గ్రామానికి చెందిన కొంత మంది రైతుల దగ్గర 11లారీల వడ్లను తీసుకుని వెళ్లారు. ఈ 11 లారీల వడ్ల విలువ సుమారు రూ.68,09,000. అయితే ఈ మొత్తంలో భాగంగా వారు విడతల వారిగా రూ.23,30,000 నగదును వారి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. మిగతా డబ్బులు రూ.44,79,000ల మొత్తాన్ని ఇంకా వాళ్లు ఇవ్వవలసి ఉంది. మీరు మిగతా మొత్తాన్ని ఇవ్వాలని కోరినప్పటికి వారు స్పందించడంలేదు. అలాగే విజయవాడకు వెళ్లి అడిగినా కూడా ఏవో మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులను మోసం చేశారని బీరవోలు గ్రామానికి చెందిన పార్సపు సుబ్బరాయుడు గురువారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు విజయవాడకు చెందిన లక్ష్మి కిరణ్మయి ట్రేడర్స్ యజమానులైన లక్ష్మికిరణ్మయి ఆమె భర్త సుబ్రహ్మణ్యం గుప్తాల పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నామని నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

డిఎంఅండ్‌హెచ్‌ఓలో ఏఓగా బాధ్యతలు చేపట్టిన అరుణ

కర్నూలు అర్బన్, అక్టోబరు 12, ప్రభాతవార్త: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కార్యనిర్వాహక అధికారిణిగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు చేపట్టిన కె అరుణ గురువారం ఉదయం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.రామగిడ్డయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అర్డర్ కాపీ తీసుకున్నారు. ఈసందర ్భంగా ఏఓ అరుణ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం తనకు ఉందని వృత్తిపరమైన విషయాలపై అందరిని కలుపుకొని వెళ్తానని ఏదైనా సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తానని ప్రభుత్వం నామీద పెట్టిన బాధ్యతను అందరి సహకారంతో పరిష్కరించి ముందుకు వెళ్తానని తెలిపారు. అయితే కొత్త ఏఓకు చేదు అనుభవం ఎదురయింది. పాత ఏఓగా పనిచేసిన నాగమణి ఉదయం వచ్చి తాళం వేసుకొని వెళ్లింది. ఆమె ఎంతకు తిరిగిరాకపోవడంతో అధికారులు ఫోన్ చేసినా నాకు ఆరోగ్యం బాగాలేదని సాయంత్రం అయినా తిరిగి రాకపోవడం తాళాలు తీయ్యకపోవడం గమనార్హం. కొత్తగా వచ్చిన ఏఓ అరుణ వేరేగదిలోనే ఉదయం నుండి నిరీక్షించడం జరిగింది. తీరా సాయంత్రం అయినా కూడ తాళం తియ్యకపోవడంతో చేసేది ఏమిలేక ఎదురుచూసి వెళ్లడం జరిగింది.

పందికోనలో భూమిపూజ

పత్తికొండ,అక్టోబర్12,ప్రభాతవార్త: ప్రతి ఇంటికి మంచినీటిని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా రూ.52లక్షలతో పత్తికొండ మండలంలోని పందికోన గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి మంచినీటి అందించేందుకు గురువారం భూమిపూజ చేశారు. పందికోన గ్రామంలో మారెమ్మ గుడి దగ్గర స్థానిక ఎమ్మెల్యే కంగటి శ్రీదేవి భూమిపూజ

నిర్వహించారు. పందికోన గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి అందించేందుకు ఈ భూమిపూజ చేశామని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచినీటి అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు,కాం ట్రాక్టర్ రైడర్స్ వెంకటేశ్వర్లు,మండల కన్వీనర్ కారం నాగరాజు,రవి,మాజీ సర్పంచ్ నారాయణస్వామి,అడివప్ప,వెంకటేశ్వర్లు,గిరి,సుధాకర్,లాలన్న,రంగయ్య,అశోక్ ,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదప్రజలకు అండ జగనన్న ఆరోగ్య సురక్ష

పామూలపాడు రూరల్,అక్టోబరు12,ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదప్రజలకు అండగా నిలిచిందని ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ అన్నారు. మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. గ్రామంలో వైద్యసిబ్బంది, ఆరోగ్యసిబ్బంది సేకరించిన ప్రజల ఆరోగ్యసమాచారాన్ని ఎంఎల్ఏ సమీక్షించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యకు వైద్యానికి అధిక ప్రాధన్యతనిస్తున్నట్లు తెలిపారు.

గృహాలను కోల్పోయిన వారిని నష్టపరిహారం ఇవ్వాలి

ప్యాపిలి అక్టోబరు12(ప్రభాతవార్త): మండల పరిధిలోని బూరుగుల బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లను కోల్పోయే వారికి నష్టపరిహరం ఇవ్వాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్‌లు డిమాండ్ చేశారు. బూరుగల గ్రామంలోని రోడ్డు నిర్మాణం వల్ల కోల్పోతున్న గృహలను పరిశీలించి బాధితులతో మాట్లాడి వివరాలను సేకరించారు. గృహలను కోల్పోతున్న వారికి వెంటనే నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరుతూ గురువారం రోడ్డుపై ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచర్ల గ్రామం నుండి బూరుగుల గ్రామం మీదుగా బైపాస్ రోడ్డును ప్రజలకు ఇబ్బందులు రాకుండ వేయాలని కోరారు. బూరుగుల గ్రామం మీదుగా రోడ్డు వేయాలనుకుంటే బాధితులకు నష్టపరిహరం చెల్లించిన తరువాతనే రోడ్డును వేయాలని తెలిపారు. బైపాస్ రోడ్డును కంట్రాక్టర్ల ఆదాయం కోసమే తప్ప ప్రజల కోసం కాదని, అవసరమైన చోట వేయకుండ అనవసరమైన చోట రోడ్డును వేస్తున్నారని విమర్శించారు. బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో అందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో బాబుతో నేను రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రామేశ్వరరెడ్డి, కౌలుపల్లె శివారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కోదండరామయ్య, నియోజకవర్గ టిడిపి ఐటిడిపి ఉపాధ్యాక్షులు సురేంద్రచౌదరి, శ్రీరాములు, లాల్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, శ్రీరాములు, కాంతా రావు, ఐటిడిపి వినయ్‌చౌదరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ చౌదరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌గా కేడీసీసీ బ్యాంక్

కర్నూలుకలెక్టరేట్,అక్టోబర్12,ప్రభాతవార్త: ప్రాంటియర్ కో ఆపరేటివ్ బ్యాంకింగ్ అవార్డ్స్ వారు జాతీయస్థాయిలో బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌గా 2022-2023 సంవత్సరానికిగాను కర్నూలు జిల్లా సహకార బ్యాంక్‌ను ప్రకటించారు. గురువారం గోవాలో జరిగిన నేషనల్ కోఆపరేటివ్ బ్యాంక్ సమ్మిట్ నందు కర్నూలు జిల్లా సహకార బ్యాంక్‌నకు బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌గా నిలిచింది. ఈ కార్యక్రమానికి బ్యాంక్ అధ్యక్షులు విజయమనోహరి మరియు బ్యాంకు సీఈవో బి.రామాంజనేయులు హాజరై గోవా రాష్ట్ర సహకారమాత్యులు సుభాష్ తిర్కోర్ చేతుల మీదుగా బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ అధ్యక్షుల వారు బ్యాంకు యొక్క పురోగతి,చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా బ్యాంక్ 36 సంవత్సరాల తదుపరి గత రెండు సంవత్సరాల నుంచి నికర లాభాలు గడిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మున్ముందు రైతులకు,ప్రజలకు అందుబాటుల